మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 30-11-2025 | సంపుటి : 14 | సంచిక :174 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 30-11-2025 | Volume :14 | Issue:174 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.


సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## భారత్‌కు శుభవార్త చెప్పిన రష్యా



న్యూఢిల్లీ నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) :వేదికగా వచ్చే నెల మొదటి వారంలో జరగబోయే భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు యావత్తు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందుకు కారణం నాలుగేళ్ల తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు రానుండగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన అనంతరం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. అంతేకాదు, రష్యా నుంచి నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న ఆరోపణలతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు సుంకాలు విధించిన నేపథ్యంలో మాస్కో అధినేత భారత పర్యటన మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. డిసెంబరు 4,5 తేదీల్లో పుతిన్ భారత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

## సిమ్ ఉంటేనే సేవలు.



న్యూఢిల్లీ: నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) : వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి కమ్యూనికేషన్ యాప్స్‌కు కేంద్రం కీలక ఆదేశాలు జారీ

2లో



# ముగిసిన తొలిదశ

# నామినేషన్ల పర్వం

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణలో స్థానిక ఎన్నికలకు తొలి విడత నామినేషన్ల గడువు ముగిసింది. తొలి విడతలో 4,236 పంచాయతీలు, 37,440 వార్డుల్లో ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. నామినేషన్ల సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలి విడత నామినేషన్ల గడువు ఈరోజు యుగియడంతో రెండో విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ రేపటి(ఆదివారం) నుంచి ప్రారంభం కానుంది. డిసెంబర్ 2వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు ఎన్నికల అధికారులు. డిసెంబర్ 6వ తేదీన రెండో విడత నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. కాగా, పలు జిల్లాల్లో సర్పంచ్ పదవికి జోరుగా వేలం పాటలు జరుగుతున్నాయి. సర్పంచ్ పదవీ కోసం పలువురు పోటీపడుతున్నారు. సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేయడం కోసం ఎంత ఖర్చు పెట్టెందుకైనా వెనుకడుగు వేయడం లేదు. అయితే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యర్థుల తరఫున ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు పలు జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు సీఎం ఓ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. మరోవైపు.. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. జీఓ నంబరు 46పై హైకోర్టులో నిన్న(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని స్పష్టం చేసింది న్యాయస్థానం. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించమని తామే చెప్పాం కదా అని న్యాయస్థానం గుర్తుచేసింది. జీఓ నంబరు 46పై తదుపరి విచారణను రెండు నెలలకు వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు.

## ఇంటర్ అమ్మాయి.. 9వ తరగతి అబ్బాయి.



నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) : వనపర్తి జిల్లాలో జరిగిన ఒక అత్యంత దారుణమైన ఘటన సమాజాన్ని కలవరపరుస్తోంది. వనపర్తి మండల పరిధిలోని ఒక గ్రామంలో.. కేవలం 9వ తరగతి చదువుతున్న బాలుడు.. ఇంటర్మీడియట్ చదువుతున్న బాలిక ప్రేమ పేరుతో పెట్టుకున్న సంబంధం.. ఒక శిశువు జననానికి దారితీసింది. ఇద్దరూ మైనర్లు కావడం.. ఆ బాలుడు కేవలం 9వ తరగతి విద్యార్థి కావడం ఈ కేసు తీవ్రతను తెలియజేస్తున్నాయి.

2లో

## సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన శుభలేఖ సుధాకర్



హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు శుభలేఖ సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. డిసెంబర్ 15న రవీంద్ర భారతి ఆవరణ లో దివంగత ఎస్పీ బాలసు బ్రహ్మణ్యం విగ్రహా విష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా ముఖ్య మంత్రిని ఆహ్వానించా రు. రవీంద్ర భారతి ఆవరణ లో విగ్రహ ఏర్పాటు కు అనుమతించి నందుకు ఎస్పీ బాలు కుటుంబం తరఫున ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలియ జేశారు.

## ప్రపంచ దేశాలతో పోటీ



హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) :గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఎందుకు? అనే చర్చ జరుగుతుందని.. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు.తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు.రాష్ట్ర పెరగాల్సిన అవసరం ఉందని, దానికి అనుగుణంగా విద్యుత్‌లో 30 శాతం గ్రోత్ అవసరం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. '2014 నుండి 2018 వరకు 14.2 శాతం గ్రోత్ ఉంది. 2020-21లో 5.44 శాతం ఉంది. 2024-25 లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 10 శాతం గ్రోత్ వచ్చింది' అని భట్టి లెక్కలు చెప్పారు.

## సీపీ సజ్జనార్ సంచలన నిర్ణయం..!

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) :హైదరాబాద్ పోలీసు శాఖ దర్యాప్తు ప్రక్రియను మరింత పటిష్టం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకోనుంది. నగరంలో సంచలనం సృష్టించే, కీలకమైన కేసుల విచారణ కోసం ప్రత్యేకంగా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ను ఏర్పాటు చేసేందుకు పోలీస్ కమిషనర్ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ కొత్త బృందం ఏర్పాటుతో ముఖ్యమైన కేసుల



దర్యాప్తు వేగవంతం అవుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం అన్ని రకాల కేసులను స్థానిక పోలీస్ స్టేషన్లు, ఇతర విభాగాలు దర్యాప్తు చేస్తున్నాయి. అయితే, సీఐటీ ఏర్పాటు ద్వారా సాధారణ కేసులతో సంబంధం లేకుండా కేవలం సంచలనాత్మక కేసులపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది. ఇది దర్యాప్తులో జాప్యాన్ని నివారించి, నాణ్యతను పెంచుతుందని పోలీసు శాఖ అంచనా వేస్తోంది.ఈ సీఐటీ బృందం బాధ్యతలు కేవలం దర్యాప్తుకే పరిమితం కావు. కేసు నమోదు దగ్గర నుంచి ఆధారాల సేకరణ, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం, ఆ తర్వాత కేసు విచారణ ప్రక్రియను కూడా ఈ టీమ్ నిశితంగా పర్యవేక్షిస్తుంది. కేసు మొదటి దశ నుంచి తుది తీర్పు వెలువడే వరకు పూర్తి బాధ్యత వహించేలా సీఐటీ విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఈ నిర్ణయంతో కీలక కేసుల్లో దోషులకు త్వరగా శిక్ష పడేలా చేయవచ్చని అధికారులు ఆశిస్తున్నారు.

## కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు నేటికీ 16 ఏళ్లు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ఉద్యమంలోని ఒక కీలక ఘట్టాన్ని గుర్తుచే సుకున్నారు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన శనివారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు." 16 ఏళ్ల క్రితం ఇదే రోజున తెలంగాణ తలరాత మారింది. ఈ రోజే రాష్ట్ర ఏర్పాటుకు దారి తీసింది. 2009 నవంబర్ 29 చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందేశంతో పాటు ఆ రోజు కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసినప్పటి వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. ఆ సమయంలో కార్యకర్తల భావోద్వేగాలు ఉద్విగ్నంగా ఉన్నాయని ఆయన గుర్తుచేసుకు న్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న కరీంనగర్‌లోని అల్గునూర్ వద్ద 'ఆమరణ నిరాహార దీక్ష'కు పిలుపునిచ్చారు. దీక్షా స్థలికి వెళ్తుండగా పోలీసు లు ఆయన్ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారు. ఈ అరెస్టు తర్వాత తెలంగాణ ఉద్యమం మరింత ఉద్ధృతమై, చివరికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసేందుకు దారితీసింది. ఈ రోజును బీఆర్ఎస్ శ్రేణు లు ఏటా 'దీక్షా దివస్'గా జరుపుకుంటాయి.



2లో

## సర్పంచ్ ఎన్నికలో మాజీ మహిళా నక్సలైట్ పోటీ.. నామినేషన్ దాఖలు

## నేను ఇలానే మాట్లాడుతా..



2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికే ప్రాధాన్యం

హనుమకొండ, నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) : బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. ఇవాళ(శనివారం) హనుమకొండలో కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన



పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. స్థానిక సంస్థల

2లో

# ఇంటర్ అమ్మాయి.. 9వ తరగతి అబ్బాయి.

అసలు ఏం జరిగింది...?

గ్రామానికి చెందిన ఈ ఇద్దరు విద్యార్థులు కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో వారు పలుమార్లు లైంగికంగా కలిశారు. ఈ నేపథ్యంలో బాలిక గర్భం దాల్చింది. విషయాన్ని గుర్తించిన బాలిక తల్లిదండ్రులు వెంటనే రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 14వ తేదీన బాలిక ఒక శిశువుకు జన్మనిచ్చింది. గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టినా.. బాలుడి తల్లిదండ్రులు తమ అబ్బాయికి ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని తెగేసి చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ.. ఇద్దరూ మైనర్లే కావడం, కేసు పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే అవకాశం ఉండటంతో చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తున్నారు. ఈ సందిగ్ధతతో పోలీసులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

బాలిక కుటుంబ సభ్యులు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. శిశువుకు డీఎన్ఏ పరీక్ష నిర్వహించి.. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటన ప్రస్తుతం మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. పిల్లలు ఈ విధంగా పెడదోవ పట్టడానికి ప్రధాన కారణం తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపమే అని చెప్పవచ్చు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో.. తల్లిదండ్రులు ఆర్థిక అవసరాల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఫలితంగా.. పిల్లలతో గడిపే సమయం తగ్గి, వారిపై శ్రద్ధ, నియంత్రణ కోల్పోతున్నారు. యుక్తవయస్సు మార్పుల గురించి, లైంగిక విద్య గురించి వారికి సరైన అవగాహన అందించడంలో కుటుంబ వ్యవస్థ విఫలమవుతోంది. తమ పిల్లలు ఎలాంటి మానసిక స్థితిలో ఉన్నారో, ఎలాంటి విషయాలపై ఆకర్షితులవుతున్నారో తెలుసుకోలేకపోవడం పెద్ద పొరపాటు.

మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ విస్తృతం కావడం తర్వాతే ఇలాంటి అసాధారణ వ్యవహారాలు పెరిగినట్లు అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. పర్యవేక్షణ లేని మొబైల్ వాడకం వలన.. అనైతిక, అసభ్యకరమైన దృశ్యాలు సులభంగా అందుబాటులోకి వచ్చాయి. టీనేజర్లలో ఉన్న ఉత్సుకత.. వారు ఇంటర్నెట్ లో చూసిన అంశాలను నిజ జీవితంలో ప్రయత్నించడానికి మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా.. లైంగిక ఆకర్షణను కేవలం శారీరక సంబంధంగానే పరిగణిస్తున్నారు.

పాఠశాలల్లో విద్య మాత్రమే కాకుండా.. సామాజిక, నైతిక విలువల బోధన అవసరం. యుక్తవయస్సులో వచ్చే మార్పుల గురించి.. సురక్షిత లైంగిక విద్య గురించి కౌన్సిలింగ్ అందించాలి. ఈ రకమైన అవగాహన లోపం.. ఈ మైనర్లు లైంగిక సంబంధాన్ని కేవలం ఒక ఆటగా పరిగణించడానికి దారితీసి ఉండవచ్చు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం ఈ ఘటనను ఒక హెచ్చరికగా స్వీకరించి.. పిల్లల మానసిక, నైతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.

# భారత్‌కు శుభవార్త చెప్పిన రష్యా

కాగా, పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌తో చేసుకున్న సైనిక ఒప్పందాన్ని మాస్కో పార్లమెంట్‌లో ఆమోదం తెలుపనున్నటు తెలుస్తోంది. అధికార వర్గాలు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్టు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఒప్పందంతో భారత్- రష్యాల మధ్య సైనిక సహకారం మరింత బలోపేతం కానుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 18న భారత్- రష్యాల మధ్య సైనిక ఒప్పందం కుదిరింది. ఆ దేశ రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్, రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్‌లు ఇందుకు సంబంధించిన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఆ దేశ పార్లమెంట్ డుమా తన రాటిఫికేషన్ డేటాబేస్‌లో రష్యా ప్రభుత్వ నోట్‌తో పాటును అప్‌లోడ్ చేసింది. 'ఈ ఒప్పందం ఆమోదం సైనిక రంగంలో రష్యా, భారతదేశం మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తుందని రష్యా ప్రభుత్వం విశ్వసిస్తుంది' అని పేర్కొంది. భారత్- రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సు కోసం డిసెంబరు 4-5 తేదీల్లో పుతిన్ న్యూఢిల్లీలో పర్యటించనున్నట్లు అధ్యక్ష భవనం క్రెమ్లిన్ ఓ ప్రకటనలో తెలిపింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ వెళ్తున్నట్టు పేర్కొంది. ఈ సందర్భంగా పుతిన్, మోదీల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. అలాగే, భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము.. పుతిన్‌కు ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# సిమ్ ఉంటేనే సేవలు.

చేసింది. డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులు పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు న్యూ టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు-2025లో భాగంగా ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ నిబంధనలు 90 రోజుల్లోగా అమలు చేయాలని కమ్యూనికేషన్ యాప్స్‌ను ఆదేశించింది. కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లను టెలికమ్యూనికేషన్ ఐడెంటిఫైర్ యూజర్ ఎంటిటీస్ (%ు×ఖజుం%)గా అధికారికంగా వర్గీకరించారు. వెబ్ బ్రైజర్ ద్వారా లాగిన్ అయ్యే యూజర్లకు డీఓటీ కీలక మార్పు చేసింది. వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగించే వారు సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి 6 గంటలకు లాకౌట్ చేయాలి. తిరిగి సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా మాత్రమే లాగిన్ కావాల్సి ఉంటుంది. యూజర్ ఏ సిమ్‌తో అకౌంట్ రిజిస్టర్ చేశారో ఆ సిమ్ ఫోనులో ఉంటేనే యాప్ పనిచేస్తుంది. సిమ్ తీసేసినా, ఫోన్ మార్చినా యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది.

కమ్యూనికేషన్ యాప్‌లు దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడటమే తాజా చర్యల ఉద్దేశంగా డీఓటీ తెలిపింది. ప్రస్తుతం చాలా సర్వీసులు ఇన్‌స్టలేషన్ సమయంలో యూజర్ మెబైల్ నంబర్‌ను ప్రమాణంగా తీసుకుంటున్నాయి. ఆ తర్వాత సిమ్ తీసేసినా, డీయాక్టివేట్ చేసినా యాప్ సర్వీసులు కొనసాగుతున్నాయి. దీంతో స్విచ్చింగ్, డీయాక్టివేటింగ్ తర్వాత కూడా ఈ యాప్స్‌ను ఇతర దేశాల్లో ఉండే సైకర్ నేరగాళ్లు ఉపయోగించుకుంటున్నారు. సిమ్ బైడింగ్ విధానంగా మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు చెబుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికే ప్రాధాన్యం: కిషన్‌రెడ్డి

ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.

మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# నేను ఇలానే మాట్లాడుతా.. ఏం చేసుకుంటారో చేసుకోండి: కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 29: కొందరు మూరు?లు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్వ్యా ఖ్యలు చేశారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు.

ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# సర్పంచ్ ఎన్నికలో మాజీ మహిళా నక్సలైట్ పోటీ.. నామినేషన్ దాఖలు

రాజకీయాల్లో అనూహ్య మార్పులకు నిదర్శనంగా.. ఒకప్పుడు సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మాజీ మహిళా నక్సలైట్ నేరళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్క తన స్వగ్రామమైన శివంగాలపల్లి (కోనరావుపేట మండలం) సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. విప్లవ పోరాటం నుంచి ప్రజాస్వామ్య మార్గానికి మారిన ఆమె.. స్థానిక పాలనలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకున్నారు.

నేరళ్ల జ్యోతి చిన్నతనంలోనే తన ప్రాంతంలోని భూస్వామ్య వ్యవస్థ కారణంగా ఎదురైన అసమానతలు, అన్యాయాలను చూసి చలించిపోయారు. అప్పటి విప్లవ ఉద్యమం, విప్లవ గేయాలకు ఆకర్షితురాలై.. తన స్వగ్రామాన్ని వీడి అజ్ఞాతంలోకి వెళ్లారు. ఆమె దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ కాలం పాటు మావోయిస్టు పార్టీలో చురుగ్గా కొనసాగారు. తన పోరాట పటిమ, నాయకత్వ లక్షణాల కారణంగా ఆమె కేంద్ర కమిటీ సభ్యురాలుగా ఎదిగారు.

2023లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు.. జ్యోతక్క శాంతియుత జీవనం గడపాలని నిర్ణయించుకొని పోలీసులకు లొంగిపోయారు. ఆ తర్వాత.. ఆమె రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా ఉన్న బీఆర్ఎస్ పార్టీలో చేరి.. ప్రజా జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ప్రజా సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని ప్రకటించిన జ్యోతక్క.. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. తన సొంత గ్రామం శివంగాలపల్లి సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఆమె సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.

గ్రామ స్వరాజ్యం, స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన ఎజెండాగా ఆమె ప్రచారం చేస్తున్నారు. జ్యోతక్క ఎన్నికల బరిలో నిలబడటం స్థానికంగానే కాక.. కరీంనగర్ జిల్లావ్యాప్తంగా రాజకీయ చర్చనీయాంశంగా మారింది. మాజీ నక్సలైట్ నాయకురాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనడం అనేది.. హింసను వీడి నిర్మాణాత్మక పరిష్కారాల దిశగా సామాజిక మార్పు జరుగుతోందని తెలియజేస్తుంది. జ్యోతక్క విజయం సాధిస్తే.. గ్రామాభివృద్ధిలో ఆమె నాయకత్వం కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ప్రజల కష్టాలు తెలిసిన ఆమెకు గ్రామంలోని సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని స్థానికులు భావిస్తున్నారు.

# పీర్జాదిగూడలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):**ప్రత్యేక తెలంగాణ కోసం ప్రజల ఊపిరి ఒక్కటై పోరాడిన రోజులను తిరిగి గుర్తుచేస్తూ%ొ%"తెలంగాణ వచ్చుడో%ొ% కేసీఆర్ సచ్చుడో" అన్న నినాదం ప్రతి గుండెల్లో అగ్నిలా మండించిన ఆ చారిత్రాత్మక రోజు 2009 నవంబర్ 29.తెలంగాణ ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి ఉద్యమాన్ని మలుపుతిప్పిన జాతిపిత కే. చంద్రశేఖర్ రావు త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ ఈ రోజును తెలంగాణ అంతటా దీక్షాదివస్‌గా జరుపుకుంటున్న సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహం, ప్రజల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన అమరవీరుల స్తూపాల వద్దమాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి గారు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గారు సందర్శించి నివాళులర్పించారు.

- ఉద్యమ పోరాట తపన తిరిగి జ్వలించేట్టుగా కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేసి, తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే ర్యాలీని నిర్వహించారు.
- ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావిద్ ఖాన్, బాలరాజు,యాసరం శ్రీనివాస్,కిరణ్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్, జోగి రెడ్డి,శంకర్ గౌడ్,శ్రీరాములు గౌడ్,ప్రసాద్,మల్లం వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్,రాధాకృష్ణన్ రావు,జగన్ రెడ్డి,నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి,సోమేష్ గౌడ్, లింగారెడ్డి,అమర్ పటేల్, కృష్ణమూర్తి అంజయ్య నాగిరెడ్డి లక్ష్మీనారాయణ,శివరాజ్,అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్,ఉద్యమ గాయాలు మానని యోధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కళాకారులు,మహిళలు, యువతీయువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# గవర్నమెంట్ స్కూల్లో స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన ఘట్కేసర్ లయన్స్ క్లబ్





**ఘట్కేసర్ ,నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్) :**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని పిడబ్ల్యూఎస్ కాలనీలో లైన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు స్పోర్ట్ కిట్స్ పంపిణీ చేశారు.ఈ స్పోర్ట్స్ కిట్స్ కి దాతలు రేవుగురి రమణారెడ్డి హన్మకొండ. సారా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేవూరి రమణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, స్కూల్లో స్పోర్ట్స్ కిడ్స్ పంచడానికి అనుమతించిన స్కూల్ హెడ్మాస్టర్ రాజిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బచ్చు ప్రమోద్, ట్రెజరర్ సన్నిధి కృష్ణ ప్రసాద్, మేడిపల్లి ప్రెసిడెంట్ కేశవ నందం, ఘట్కేసర్ లయన్ క్లబ్ సభ్యులు లక్ష్మీ హరినాథ్, రామ్మోహన్, మమతా శర్మ, రాఘవేంద్ర ప్రసాద్, రవిశంకర్, రాజు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 3 రోజుల పాటు భిన్న వాతావరణం

తెలంగాణ రాష్ట్రంలో రానున్న 3 రోజుల పాటు భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొననున్నాయి. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న చక్రవాత తుఫాన్ ప్రభావంతో ఏపీ, తెలంగాణ సహా పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. ఆది, సోమవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, సోమవారం దక్షిణ, తూర్పు జిల్లాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.



# పీర్జాదిగూడలో ఘనంగా దీక్షా దివాస్...

– కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించి అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం కేసీఆర్ ఇదే రోజు 2009 నవంబర్ 29న తాను సచ్చినా తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తానని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని తన చావును సైతం లెక్కచేయకుండా నీళ్లు,నిధులు, నియామకల కోసం తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడం కోసం ఆంధ్ర వలస వాదులపై అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విరామం ఎరగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా యోధుడుగా పేరు పొందారన్నారు. నేటి తెలంగాణ రాష్ట్రంలో నీళు ,, నిధులు, నియామకాలు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి రాష్ట్రంలోని గోదావరి నది ప్రవాహాన్ని వొడిసిపట్టి కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులను నిర్మించి బీడు భూములను సైతం పచ్చని పొలాలుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి సస్యశ్యామలం చేసి పంటలకు అందించిన అపర భగీరధుడుగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారని, గడిచిన10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వలో అన్ని వర్గాలప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని మాజీ మంత్రి మల్లారెడ్డి కొనియాడారు.



– నాడు తెలంగాణ కోసం కేసీఆర్ గారి స్ఫూర్తితో పీర్జాదిగూడలో అనేకమంది ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొని అనేక కార్యక్రమాలను చేసి లాటి చార్జీలకు,కేసులకు భయపడకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

– ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావిద్ ఖాన్, బాలరాజు,యాసరం శ్రీనివాస్,కిరణ్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్, జోగి రెడ్డి,శంకర్ గౌడ్,శ్రీరాములు గౌడ్,ప్రసాద్,మల్లం వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్,రాధాకృష్ణన్ రావు,జగన్ రెడ్డి,నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి,సోమేష్ గౌడ్, లింగారెడ్డి,అమర్ పటేల్, కృష్ణమూర్తి అంజయ్య నాగిరెడ్డి లక్ష్మీనారాయణ,శివరాజ్,అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్,ఉద్యమ గాయాలు మానని యోధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కళాకారులు,మహిళలు, యువతీయువకులు గొప్ప ఉత్సాహంతో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక..!

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం లక్ష్మణ్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కార్యకర్తలు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొత్తగా చేరిన నాయకులు చురుకుగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి నాయకులకు కార్యకర్తలకు ముందు ఉంటానని అన్నారు. ఎవరికి ఇబ్బంది వచ్చినా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని కొనియాడారు. ప్రతి ఒక్కరు స్థానిక ఎలక్షన్లో కష్టపడి గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు భుక్య సజ్జన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్వలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని కలిసిన రెడ్డి ఐక్యవేదిక యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్ రెడ్డి



**బీబీనగర్ నవంబర్ 29 (నమస్తే హైదరాబాద్)** భువనగిరి జిల్లా, బీబీనగర్ మండల్, రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకై తెలంగాణ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కార్పొరేషన్ ఏర్పాటుపై చర్చించడం జరిగింది. నరేందర్ రెడ్డి వారికి డిసెంబర్ నెలలో కార్పొరేషన్ పూర్తిస్థాయిలో నిధులు మరియు పాలకవర్గం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధిపై మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, తెలంగాణ మంత్రుల నివాసంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ %డ% టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం కలిసి మాట్లాడారు. ప్రకాశ్‌నగర్, బేగంపేట్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్ అభివృద్ధి ప్రణాళికపై ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్, విశాల్ సూదం తో కలిసి ఆలయ అభివృద్ధి ప్రతిపాదన పత్రాన్ని మంత్రికి సమర్పించారు. ప్రణాళికను సమీక్షించిన మంత్రి కొన్ని మార్పు చేర్పులను సూచించారు. అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధించి ఎండోమెంట్స్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎండోమెంట్స్ మంత్రి కొండ సురేఖతో ఈ విషయంలో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు సదాశివం, శేఖర్ గురుస్వామి, వి. చిరంజీవీ, కృష్ణరావు (బాల) తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ పారిశ్రామికవాడలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం: విద్యుత్ శాఖ ఏ. ఈ. బి. కిరణ్ కుమార్ రెడ్డి




**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 30వ తేదీ ఆదివారం 11 కెవి నవభారత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ బాగాయత్ ఏ ఈ బి కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో డి.ఎస్.ఎల్ మాల్ లైన్, గేమ్ పాయింట్ లైన్, ఈనాడు ఆఫీస్ లైన్, నవభారత్, చివ్వేద లైన్ అశోక్ లేలాండ్, మోడ్రన్ బేకరీ లైన్, ఎన్ ఆర్ బి ఇండస్ట్రీ, అమృతాంజన్, ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏరియా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కెవి మెట్రో ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో గణేష్ వెబ్బైట్, ఆక్సికో, ఆల్కలి మెటల్స్, మన ట్రస్ట్, కల్కి సెంటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆ భూముల్ని కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సాదా బైనామాల క్రమబద్ధీకరణకు గడువును 2027 డిసెంబర్ 31 వరకు పొడిగించింది. ఒప్పంద పత్రాల ద్వారా భూములు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తుంది. మంత్రిమండలి ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ సౌకర్యం కేవలం గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుంది. భూమిని అమ్మే వ్యక్తి తప్పనిసరిగా చిన్న లేదా సన్నకారు రైతు అయి ఉండాలి. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా, అర్హులైన రైతులకు కొన్ని రాయితీలు కూడా లభిస్తాయి. వారికి బదిలీ సుంకం, రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ వంటివి చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ మినహాయింపుల వల్ల చిన్న, సన్నకారు రైతులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది. భూ రికార్డులను సరిచేసుకోవడం వారికి మరింత సులభతరం అవుతుంది. ఈ నిర్ణయం రైతుల సంక్షేమానికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ కేబినెట్ సమావేశంలో మరికొన్నినిర్ణయాలు తీసుకున్నారు. ఒడిశా పవర్ కన్సార్షియం లిమిటెడ్‌కు (ఓపీసీఎల్) బలిమెల, జ్యాలాపుట్ డ్యామ్‌ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా, నియంత్రణ కమిషన్ నిర్ణయించిన టారిఫ్‌లో 50% విద్యుత్తును రాష్ట్రానికి అందించాలనే షరతుతో ఈ ఆమోదం లభించింది. ఇక టిడ్కో గృహాల విషయానికొస్తే, వాటి నిర్మాణంలో పురోగతిని సమీక్షించడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. టిడ్కోపై

6 లో

# దీక్ష- దివాస్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది ..!

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**వివేకానంద నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయం నందు దీక్ష దివాస్ సందర్భంగా పార్టీ జెండాని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించి అనంతరం గండి మైసమ్మ చౌరస్తాలోని మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కు బయలుదేయడం జరిగింది.

కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకి ఇవాళ శుభకరమైన రోజు ఎందుకంటే మనకు తెలంగాణ రాష్ట్ర సాధన ఎన్నో ఏళ్లుగా కష్టపడిన రానీ తెలంగాణను కెసిఆర్ గారు 2001లో పార్టీని స్థాపించి, ఉద్యమం నడిపించి, తెలంగాణ ప్రజలందరికీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, 29 నవంబర్ 2009 అమరణ నిరాహార దీక్ష చేపట్టి, తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తోటి ప్రారంభించి, పది రోజులు దీక్ష చేయడం వలన ఆరోజు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణని గత్యంతరం లేని పరిస్థితిలో 9 డిసెంబర్ 2009 నాడు ప్రకటించినందున 2 జూన్ 2014 రోజు తెలంగాణను ఏర్పాటు చేసి ప్రజలకు విముక్తి కలిగించి కేసీఆర్ విజయం సాధించడం జరిగింది. కావున ఈరోజు తెలంగాణ ప్రజలు మర్చిపోలేని రోజు. అలాగే ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అలాంటి పరిస్థితులను తెలంగాణ ప్రజలకి చూపిస్తున్నారు కావున మరొకసారి తెలంగాణ ప్రజలందరూ కూడా కేసీఆర్ వైపు ఉండి మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రి ని చేసుకునే విధంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, శ్రీనివాస్, సత్యనారాయణ, జగదీష్ గౌడ్, రామచందర్, రవీందర్ రావు, నరసింహారెడ్డి, మోహన్ రావు, మల్లయ్య, శేఖర్, బండప్ప, యాదగిరి, ప్రవీణ్, బాబు, విక్రమ్, చిన్న, సోమేష్ ,అరవింద్, రవి, మోహన్ చారి, శ్రీనివాస్, జై, కుమార్, వెంకటేశ్వరరావు, సంతోష్, నవీన్, హరి, అనిల్, ప్రవీణ్, మల్లేష్, నవీన్ చారి, వెంకట్, మహేష్, మురళి, సతీష్, రామ్మూర్తి, సాయి, రాము, మాధవి రెడ్డి, శైలజ, రాధిక, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో దీక్ష దివాస్.




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పింది. సరికొత్త చరిత్రకు నాంది పలికింది. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసింది.రానే రాదు, కానే కాదు అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత్ర కేసిఆర్ ది

నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్ ది. పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్ ది,తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్.

నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదు.

దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కెసిఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయి. దీక్షా దివాస్ సందర్భంగా శివానంద హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేయడం జరిగింది మరియు రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు కూకట్ పల్లిలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ టెక్నోలజికల్ యూనివర్సిటీ జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనికి టి ఎస్ మాజీ చైర్మన్ జగన్మోహన్ రావు దీక్షకు సంఘీభావం తెలపడం జరిగింది మరియు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య నాయకులు కళ్యాణ్, అక్షయ్, చైతన్య యాదవ్, మహేష్, సంతోష్ యాదవ్, దుర్గా, అజయ్, శ్రవణ్, రమేష్, సూర్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం( గండి మైసమ్మ) లో జరిగిన దీక్ష దివాస్ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా - దివస్ అని ఆయన అన్నారు.అరవై ఏండ్ల గాయాలు, వేదనలను తెలంగాణ కన్నీళ్లను తీర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు అని ఆయన తెలిపారు.గాలి, నీరు, నేల ఉన్నంత కాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడక్షరాలు పదిలం అని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు ,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాయిమల అయ్యప్ప దేవాలయంలో ఘనంగా 18వ పడిపూజ

## – ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** సాయిమల అయ్యప్పస్వామి దేవాలయంలో మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో 18వ పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి హెూమము అభిషేకములు పడిపూజ ,ఈలపాటి శ్రీనివాసరాజు గ భజనలతో చుట్టుపక్కల ప్రాంతం మారుమోగింది. పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి, సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి, జాయింట్ సెక్రెటరీ నిరంజన్ దాస్, మాజీ కార్పొరేటర్ లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, కృష్ణ యాదవ్, రామారావు, శ్రీహరి గౌడ్, యాదగిరి గౌడ్, కార్తీక్ గౌడ్, బాలకృష్ణారెడ్డి,జై మల్లారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నరసింహారెడ్డి, భూపాల్ రెడ్డి, చిన్నరెడ్డి , పోలీస్ కృష్ణారెడ్డి, పోలీస్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడవుల్లో జంతు గణన

**1-3 తేదీల వరకు మాంసాహార జంతువులు..**

**6-8 తేదీల వరకు శాకాహార జంతువుల మదింపు**

**ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు**

**టైగర్, జింకలు, కణుజు**



**నమస్తే హైదరాబాద్ :** నర్సీపట్నం, నవంబరు 29 ప్రతీ నాలుగు సంవత్సరాలకు ఒక సారి జరిగే వణ్య ప్రాణుల గణన డిసెంబరు ఒకటి నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహించడానికి అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు మాంసాహార జంతువులు.. అంటే పులులు, చిరుత పులులు, ఖడ్గ మృగాలు, ఎలుగుబంట్లు వంటి వాటిని లెక్కిస్తారు. అటవీ శాఖ అధికారులు రోజూ ఉదయం ఆరు గంటలకు వణ్యప్రాణుల గణనను మొదలుపెడతారు. అటవీ ప్రాంతంలో రోజుకు ఐదు కిలోమీటర్ల చొప్పునతిరుగుతారు. ఈ సందర్భంగా ఆయా జంతువుల పాదముద్రలు, మలవిసర్జన వ్యర్థాలు, చెట్ల మీద ఉన్న గోర్ల గుర్తులు వంటి వాటి ద్వారా ఆయా జంతువులను గుర్తిస్తారు. మూడు రోజులపాటు సేకరించిన వివరాలను 4, 5 తేదీల్లో ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. తర్వాత 6, 7, 8 తేదీల్లో అటవీ సిబ్బంది రోజుకు రెండు కిలోమీటర్ల చొప్పున అటవీ ప్రాంతంలో తిరుగుతూ కణుజు, అడవి పందులు, కొండ గొర్రె, దుప్పులు వంటి శాకాహార జంతువులను లెక్కిస్తారు. తొలుత 400 మీటర్లు, తరువాత 800 మీటర్లు, 1,200 మీటర్లు, 1,600 మీటర్లు, 2 వేల మీటర్లు మార్క్ చేసుకొని ప్రత్యక్షంగా లేదా ఆనవాళ్ల ద్వారా గుర్తించిన శాకాహార జంతువుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నాలుగేళ్ల క్రితం నిర్వహించిన సర్వే వివరాలతో సరిపోల్చుకుని, ఏయే జంతువులు తగ్గాయి లేదా పెరిగాయి అన్న వివరాలను కూడా పొందుపరుస్తారు.

సహకరించాలి

చోడవరం అటవీ శాఖ రేంజి అధికారి రవివర్మ

డిసెంబరు ఒకటి నుంచి 8వ తేదీ వరకు అటవీప్రాంతంలో నిర్వహించే జంతుగణనకు ఆయా ప్రాంతాల్లోని ప్రజలు సహకరించాలని స్థానిక అటవీ శాఖ రేంజి అధికారి పీవీ రవివర్మ కోరారు. చిట్టచివరిగా 2022లో సర్వే నిర్వహించామని, గతంలో సర్వే వివరాలను ఆఫ్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేవారమని, ఈసారి వన్య ప్రాణుల గణన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. సర్వేకు సంబంధించి అటవీ శాఖ సిబ్బందికి జిల్లా, డివిజన్, రేంజి స్థాయిలో శిక్షణ ఇచ్చారని చెప్పారు. చోడవరం రేంజి పరిధిలో అడవి మేకలు, నెమళ్లు. కణుజులు, అడవికోళ్లు, దుప్పిలు, అడవి దున్నలు ఉన్నాయని అన్నారు.

## పిన్నెల్లి సోదరులు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులని ఆరోపణ



**నమస్తే హైదరాబాద్ :** పిన్నెల్లి సోదరులపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. బడుగు, బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరులని ఆరోపించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కళ్లు నెత్తికెక్కేలా పేట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబమని విమర్శించారు.మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి, తాలిబన్ల వలె ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని తీవ్రంగా విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంగా, అరాచకాలకు అడ్డాగా మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సహజ వనరులన్నింటినీ దోచుకున్నారని, మాఫియాను నడిపించారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా నిర్మూలించాలన్నట్టుగా బరితెగించారని మండిపడ్డారు. ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణ హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.జగన్‌మోహన్‌రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో గత ఐదేళ్లలో పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైందని, అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేశారని, సీఐపైనే హత్యాయత్నం చేసి బరితెగించారని అన్నారు.ఐదేళ్ల పాటు మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాలను తమ వ్యక్తిగత జాగీరుగా మార్చుకుని, బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూపరాక్షసులు ఈ రోజు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. వంద గొడ్లు తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లికి అతికినట్లుగా సరిపోతుందని ఆయన అన్నారు.చేసిన పాపాలు ఊరికే పోతాయా. సుప్రీంకోర్టు నిన్న పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. ఇక వీళ్లకు జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గరలోనే ఉంది అని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

## వరి కోతలు చేపట్టిన రైతుల్లో ఆందోళన



### పంటను సంరక్షించే పనిలో నిమగ్నం
### ప్రత్యామ్నాయ మార్గాలపై సలహాలు ఇస్తున్న అధికారులు

**నమస్తే హైదరాబాద్ :** ఇంకో వారం గడిస్తే ధాన్యం అమ్మకం కూడా పూర్తవుతుందని అన్నదాతలు అనుకుంటున్న సమయంలో తుఫాన్ వార్తలు చెవిన పడడంతో టెన్షన్ పడుతున్నారు. వాన పడితే గనుక కోతలవుతున్న వారు, చేలను ఆరబెట్టిన వారు ఇబ్బంది పడతారు. దిత్వా తుఫాన్ ఏపీ వైపు రావొచ్చునని వాతావరణ విభాగం చెబుతోంది. దక్షిణ కోస్తా-పుదుచ్చేరి మధ్య తుఫాను తీరం దాటనుందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం అర్ధరాత్రి నుంచి వర్షాలు కురుస్తాయంటోంది. దక్షిణ కోస్తాతో పోల్చుకుంటే ఉత్తర కోస్తాకు ప్రభావం చూపదని చెబుతున్నా.. గత అనుభవాల దృష్ట్యా ఆందోళన చెందుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. దాదాపు చివరి దశకు వచ్చేశాయి. ఈ సమయంలో చురుగ్గా జరగాల్సిన ధాన్యం కొనుగోలు తంతు నత్తనడకన సాగుతోంది. వర్షాలు పడితే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని రైతులు భయపడుతున్నారు. కోతలవుతున్న వారు వరి పనలను సంరక్షించే పనిలో పడ్డారు. డిసెంబరు 2, 3 తేదీల్లో వర్షాలు పడే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. సరిగ్గా నెల కిందట.. మొంథా తుఫాన్ జిల్లాను వణికించింది. అప్పట్లో ప్రభుత్వం ముందే అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. ఇప్పటికీ వరి పంటకు కొంత నష్టం జరిగింది. విద్యుత్ శాఖకు కాస్త ఎక్కువగా నష్టం వాటిల్లింది. 43 కరెంటు స్తంభాలు నేలకూలాయి. జిల్లా వ్యాప్తంగా 116.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 1633 హెక్టార్టలో పంటలు నీట మునిగాయి. నాగావళి, చంపావతి, గోస్తనీ నదులు ఉప్పొంగాయి. 100 కిలోమీటర్ల మేర రోడ్లు వర్షాలకు దెబ్బతిన్నాయి. ఆ కష్టం నుంచి బయటపడిన ప్రజలు ఇప్పుడు మళ్లీ తుఫాన్ వార్తలు విని కలవరపడుతున్నారు. అయితే దక్షిణ కోస్తాకే ఎక్కువగా ప్రభావం ఉంటుందని.. ఉత్తరాంధ్రపై అంతగా ప్రభావం ఉండదని అధికారులు చెబుతుండడం ఉపశమనమే.

ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులుదిత్వా తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉంది. దీంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని అధికారులు సూచించారు. ఇలా ప్రతి నెలలో విపత్తులతో మత్స్యకారులు తీరానికే పరిమితమవుతున్నారు. పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో 29 కిలోమీటర్ల పరిధిలో తీర ప్రాంతం ఉంది. వేలాది కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి బతుకుతున్నాయి. కొంతకాలంగా ఆశించిన స్థాయిలో చేపలవేట సాగడం లేదు. వరుస తుఫాన్లతో మత్స్యకారులు తీరానికే పరిమితమవుతున్నారు.

- వ్యవసాయశాఖ అధికారులు తుఫాన్‌పై ఊరూరా దండోరా వేసి హెచ్చరించిన నేపథ్యంలో చాలామంది రైతులు కోతలను ఆపేసుకున్నారు. మరికొంతమంది కోసిన పంటను పొలాల్లోనే కుప్పలుగా వేసుకొని వాటిపై టార్పాలిన్‌లతో కప్పుకున్నారు. నూర్పులు అయిపోయిన వారు ధాన్యాన్ని బస్తాల్లో నింపి భద్రపరుచుకుంటున్నారు.

రైతులను అప్రమత్తం చేశాం మజ్జి శ్యామ్‌సుందర్, వ్యవసాయశాఖ అధికారి బొబ్బిలి వాతావరణ విభాగం వారంరోజుల ముందునుంచే దిత్వా తుఫాన్ హెచ్చరికలు జారీ చేయడంతో కలెక్టర్ ఆదేశాలతో వ్యవసాయ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రతి ఊరిలో దండోరా వేశాం. వరి, పత్తి పంటలను కోయవద్దని, కోసిన పంటలను జాగ్రత్త చేసుకోవాలని పదే పదే రైతులకు సూచనలిచ్చాం.

## నాచారం సీనియర్ సిటిజన్స్ భవన నిర్మాణం కోసం 45 లక్షలు కేటాయించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

### – తనకు కేటాయించిన కోటి రూపాయల నిధుల నుంచి కేటాయింపు

**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** నాచారంలోని సీనియర్ సిటిజన్స్ వారి కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సీనియర్ సిటిజన్స్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. నాచారం వార్డ్ ఆఫీసు నుండి బాబా నగర్ వెళ్లే దారిలో ఇదివరకు ఉన్నటువంటి ప్రభుత్వ మరుగుదొడ్ల స్థానంలో పిల్లర్లు నిర్మించి వదిలివేసిన భవనం పూర్తిచేయాలని సీనియర్ సిటిజెన్లు కోరడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ భవనం నిర్మాణం కొరకు సుమారు 45 లక్షల రూపాయలు కార్పొరేటర్ కు ప్రత్యేకంగా కేటాయించిన కోటి రూపాయల నిధులను నుండి మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ ను సీనియర్ సిటిజెన్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి అప్పటికప్పుడు అధికారులకు లెటర్ ఇవ్వటం జరిగింది. కోటి రూపాయల కార్పొరేటర్ నిధులలో సీనియర్ సిటిజన్ భవనంతో పాటు అంబేద్కర్ నగర్ యువజన సంఘం భవన నిర్మాణం, భవాని నగర్ రోడ్ నెంబర్- 5 లో ఉన్న ఖాళీ స్థలంలో మహిళా భవన్ నిర్మాణం కొరకు జోనల్ కమిషనర్ కి లెటర్ ద్వారా సిఫార్సు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి. సాయి బాబా, జి. శ్రీశైలం, ఆర్. ఎల్లేష్ ఈ.యాదయ్య,వి. నాగేశ్వర్ రావు,వి. నాగరాజ్,జి యాదగిరి, ఆర్.



జగన్నాథం, జె. సుబ్బా రావు, ఎల్ సుదర్శన్ ,టీ. వీరాంజనేయులు, బి ఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జబ్ తక్ సూరజ్ చాంద్ రహేగా కేసీఆర్ కా షాన్ తెలంగాణ మే రహేగా : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షను స్మరించుకుంటూ మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో గండి మైసమ్మ లో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ చేసిన ఉద్యమ పోరాటం గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయనున్నట్టు ఆయన తెలిపారు

తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడు అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్ష దివస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ కెసిఆర్ సంకల్ప బలానికి దీక్ష దక్షతకు సాక్ష్యం దీక్ష దివస్ అని గాలి నీరు నేల ఉన్నంతకాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడు అక్షరాలు పదిలం అని వారు అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , జరిపోతుల ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సైజన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి కొత్త రామారావు,వివిధ డివిజన్లో అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యమ నాయకులు సీనియర్ నాయకులు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఘనంగా దీక్షా దివస్





**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్ ):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేపట్టి 16 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులను బీఆర్ఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. కేసీఆర్ సారథ్యంలో ఉద్యమకారులు చేసిన పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేశారు.కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం దీక్షా -దివస్ అని ఆయన అన్నారు.అరవై ఏండ్ల గాయాలు, వేదనలను తెలంగాణ కన్నీళ్లను తీర్చిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారు అని ఆయన తెలిపారు. గాలి, నీరు, నేల ఉన్నంత కాలం తెలంగాణలో కేసీఆర్ అనే మూడక్షరాలు పదిలమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం..





సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీ కేబినెట్ అజెండాలోని 26 అంశాలకు ఆమోదం తెలిపింది. ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు అవసరాల కోసం మార్క్‌ఫెడ్ ద్వారా 5 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం గ్యారెంటీ కల్పించే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మున్సిపాల్టీలల్లో ఖాళీ స్థలాలకు కూడా ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేస్తున్న నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై చర్చించి మున్సిపాల్టీల్లో ఖాళీ స్థలాలకు 50% పన్ను రాయితీ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నూర్ బాషా, దూదేకుల సామాజిక వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు నూర్ బాషా/దూదేకుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కేబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. కు రూ. 3,762 కోట్ల నాబార్డ్ రుణానికి గవర్నమెంట్ గ్యారెంటీ ఇచ్చే ప్రతిపాదనకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణంలో రైడెన్ ఇన్ఫోటెక్ నోటిఫైడ్ పార్టనర్‌లుగా 6 సంస్థలన అనుమతిస్తూ చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి







**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ( టీయూడబ్ల్యూజే) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల దొంతుల వెంకటరామిరెడ్డి అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ రామంతపూర్ లో జర్నలిస్టులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే జర్నలిస్టులకు ఎలాంటి సదుపాయాలు కలగడం లేదన్నారు. అక్రిడేషన్ కార్డుల విడుదలపై జాప్యం చేయడం తగదన్నారు. ఆరోగ్య స్కీం, ఇండ్లపట్టాల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. మధ్యతరగతి చెందిన కుటుంబాలకు చెందినవారే జర్నలిజంలో ఎక్కువగా ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డిసెంబర్ 3న చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే మేడ్చల్ జిల్లా హెల్త్ కమిటీ కన్వీనర్ కొలనుపాక చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్ల మహేందర్రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు సురేష్ ధూపాటి, వేముల తిరుపతిరెడ్డి, కె. నరోత్తం రెడ్డి, ఏం.అశోక్, యాదగిరి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్టాలిన్, నరేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ డివిజన్ కు రూ.కోటి 80 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం కై నిధులు మంజూరు

## -కాలనీవాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. స్వరూప్ నగర్ సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.కోటి 80 లక్షలనిధులు మంజూరు చేయించి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. కార్యక్రమంలో స్వరూప్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , ఆనంద్ ప్రభు ,జ్ఞానేశ్వర్ ,హనుమంత్ పూజారి ,వినటి అంజి రెడ్డి ,నల్ల ప్రభాకర్ రెడ్డి,సంతోష్,అమర్,వెంకటేశ్వర్,వెంకటేష్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిత్యం యోగ ధ్యానం సాధన చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం:శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







ఉప్పల్, నవంబర్ 29 ( నమస్తే హైదరాబాద్): నిత్యం యోగ ధ్యానం సాధన చేయడం ద్వారా మనుషుల్లో ఒత్తిడి ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత ఏర్పడి శారీరకంగా కూడా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం రామంతాపూర్ అరోరా పీజీ కళాశాలలో ఇండియన్ యోగ ఫెడరేషన్ తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా యోగాసనా ఛాంపియన్షిప్ పోటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అరోరా పీజీ కళాశాల సెక్రటరీ డాక్టర్ నిమ్మటూరి రమేష్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా అనేది శారీరక వ్యాయమైనమే కాదు ఒక జీవన విధానం కూడా గత 40 సంవత్సరాలుగా తాను కూడా రోజు యోగా సాధన చేస్తున్నానని దాని ఫలితంగానే ప్రజాప్రతినిధిగా రాష్ట్ర శాసనసభాపతి హోదా లో వచ్చే ఒత్తిడిని కూడా యోగ సాధన ద్వారా నే తగ్గించు కుంటున్నానని అన్నారు.ఆధునిక వైద్య విధానం నయం చేయలేని ఎన్నో అనారోగ్య సమస్యలను యోగా సాధన ద్వారా సమాధానం లభించింది అన్నారు. ఈ విషయాన్ని గుర్తించే ఐక్యరాజ్యసమితి యోగ ప్రాముఖ్యతని తెలుసుకొని ప్రతి సంవత్సరం జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని స్పీకర్ అన్నారు.ఇటీవల కాలంలో యోగ పట్ల ప్రజలలో ఆసక్తి బాగా పెరిగిందని ఎక్కువ మంది యోగాను సాధన చేస్తున్నారు ఇది మంచి పరిణామం అని అన్నారు. అన్ని వయసుల వారు యోగాను సాధన చేయవచ్చు ప్రారంభంలో సొంతంగా కంటే గురువుల మార్గదర్శకంలో యోగా సాధన చేస్తే ఎక్కువ ఫలితాలు ఉంటాయని స్పీకర్ అన్నారు. యోగ సాధన ద్వారా శరీరంలో యూనిటీ బాగా పెరుగుతుందని విద్యార్థులు యోగ సాధన ధ్యానం చేయడం ద్వారా జ్ఞానం పెరుగుతుంది ఉద్యోగులు మరింత సమర్థవంతంగా తమ విధులను నిర్వహిస్తారని స్పీకర్ పేర్కొన్నారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యునెస్కో కూడా యోగాను ప్రపంచ వారసత్వంగా గుర్తించిందని స్పోర్ట్స్ లాగానే యోగా పోటీలో నిర్వహిస్తున్న యోగా సోషల్ చేస్తున్న కృషిని ఆయన ప్రశ్నించారు ఇటువంటి కార్యక్రమాలతో ప్రజలలో యోగాపై మరింత ఆసక్తి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె. దత్తాత్రేయ రావు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆఫ్ ఇండియా యోగ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ యోగ అసోసియేషన్, హైదరాబాద్ జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యక్రమ సమన్వయకర్త జి సురేందర్ నాథ్, రంగారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి మల్లేష్ గౌడ్,తెలంగాణ యోగా ఉపాధ్యాయుల సమన్వయ కమిటీ అధ్యక్షుడు పి రవి కిషోర్, తెలంగాణ యోగా ఉపాధ్యాయుల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి ఒక మంత్రుల బృందాన్ని నియమించాలని ఆయన ఆదేశించారు. ఈ బృందం నివేదికను సమగ్రంగా పరిశీలించి, టిడ్కో గృహాల నిర్మాణాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో నిర్ణయం తీసుకుంటుంది. ప్రభుత్వం వచ్చే ఉగాది నాటికి 1.44 లక్షల టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. ఈ గృహాల నిర్మాణం వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు సమకూర్చుకునే సవరించిన నిధుల నమూనా ప్రకారం ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.229.81 కోట్లు కాగా, నిర్వహణ వ్యయం రూ.40 కోట్లుగా ఉంది. ఈ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ నిర్మాణం విదేశీ వాణిజ్యం, మార్కెట్ యాక్సెస్, పెట్టుబడి ప్రోత్సాహక విధానాల రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

# అన్నదాతల్లో తుఫాన్ బెంగ



**నమస్తే హైదరాబాద్ :** అనకాపల్లి/ రావికమతం, నవంబరు29 నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తుఫాన్ ప్రభావంతో శనివారం జిల్లాలోని పలు మండలాల్లో ఆకాశం మేఘావృతమైంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం అనకాపల్లి జిల్లాపై తుఫాన్ ప్రభావం అంతగా వుండనప్పటికీ.. వాతావరణం మారిపోవడంతో రైతులు.. ముఖ్యంగా వరి సాగుదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో 60 వేల హెక్టార్ల పైచిలుకు విస్తీర్ణంలో వరి సాగు చేపట్టగా, ఇంతవరకు సగానికిపైగా విస్తీర్ణంలో వరి కోతలు పూర్తయ్యాయి. వీటిల్లో ఎక్కువ శాతం ఇంకా కుప్పలు వేయలేదు. శుక్రవారం వరకు ఎండకాస్తూ పొడి వాతావరణం నెలకొనగా.. శనివారంనాటికి వాతావరణం మారిపోయి, ఆకాశం మేఘావృతమైంది. దీంతో వరి పంటను ఇప్పటికే కోతకోసిన రైతులు హడావిడిగా కుప్పలు వేయడం మొదలుపెట్టారు. దీంతో కూలీలకు గిరాకీ పెరిగి, అవసరం మేరకు లభించని పరిస్థితి ఏర్పడింది. కాగా పంట పక్వానికి వచ్చిన పొలాల్లో వరి కోతలను రెండు, మూడు రోజులపాటు వాయిదా వేసుకున్నారు. తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులు వీచి, గింజ రాలిపోయే ప్రమాదం వుందని ఆందోళన చెందుతున్నారు. అయితే తుఫాన్ ప్రభావం అనకాపల్లి జిల్లాపై ఎంతవరకు వుంటుందనే ఆదివారం సాయంత్రానికి స్పష్టత వస్తుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# ఒకే పంటపై ఆధార పడొద్దు



**నమస్తే హైదరాబాద్ :**గంట్యాడ, నవంబరు 29 ఒకే పంటపై రైతులు ఆధారపడి నష్టపోకుండా అంతర పంటలు కూడా వేసి లాభం పొందాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం రావివలస గ్రామంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల ఇంటికి వెళ్లి మాట్లాడారు. రైతులకు కూటమి ప్రభుత్వం అందించిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వరి పంట ఒక్కదానిపై రైతులు ఆధారపడకుండా ఆయిల్ పామ్ వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే వ్యాణిజ్య పంటలపైనా దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పంటలు పండించాలని సూచించారు. మంచి దిగుబడి వచ్చేలా సాగు చేయాలని, పొలాల్లో విద్యుత్ బోర్లు వేసుకోవాలని అందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, తహశీల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, వ్యవసాయ శాఖ ఏడీ నాగభూషన్, ఏవో శ్యామ్‌కుమార్, పంచాయతీరాజ్ జేఈ కృష్ణమూర్తి, వెలుగు ఏపీఎం సులోచనదేవి, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నానిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టరు అల్లు విజయకుమార్, టీడీపీ నాయకులు రంది చినరామునాయుడు, రంధి అర్జున మహేశ్వరరావు, కళ్ళెంపూడి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అధికారంలోకి రాగానే భూముల ధరలు తగ్గాయన్న అంబటి



**నమస్తే హైదరాబాద్ :**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విస్తరణ కోసం ప్రభుత్వం మరోసారి భూసేకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. అమరావతి కథ ఒక అంతులేని కథలా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు.రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఇప్పటికే రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాల భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని గతంలో చంద్రబాబు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ భూసేకరణకు ఎందుకు సిద్ధమవుతున్నారని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయాల వల్ల అమరావతి రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, పదేపదే భూసేకరణ అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

# దూసుకొస్తున్న దిత్వా



**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు, నవంబరు 29 జిల్లాపై దిత్వా తుఫాన్ ప్రభావం చూపే అవకాశం ఉంది. వాతావరణ శాఖ ఆమేరకు స్పష్టంగా తెలియజేస్తోంది. తుఫాన్ వల్ల ఆది, సోమవారాల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆ ప్రభావం శనివారం నుంచే కనిపిస్తోంది. జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. రెండు రోజుల క్రితం శ్రీలంకను ముంచెత్తిన దిత్వా తుఫాన్ ప్రస్తుతం తమిళనాడు తీరాన్ని అతలాకుతలం చేస్తోంది. శనివారం రాత్రికి చెన్నై-పుదుచ్చేరి మధ్య కేంద్రీకృతమై ఉన్న తుఫాన్ ఆదివారం తీరానికి మరింత దగ్గరగా రావచ్చని సమాచారం. అది రాష్ట్రంపై ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తమిళనాడుకు సమీపంలో ఉన్న తిరుపతి, నెల్లూరు జిల్లాలపై తీవ్రంగా, మన జిల్లాపై ఒక మోస్తరుగా చూపే అవకాశం ఉంది. ఈమేరకు వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీచేసింది. అంటే ఆది, సోమవారాల్లో జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచిస్తోంది. ఈ పరిస్థితుల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు కూడా అందాయి. తదనుగుణంగా యంత్రాంగం చర్యలకు సిద్ధమైంది. కాగా జిల్లాలో శనివారం తుఫాన్ ప్రభావం కనిపించింది. పగటిపూట వర్షం కురవకపోయినప్పటికీ చాలా ప్రాంతాల్లో చలి తీవ్రత, గాలి పెరిగింది. దిత్వా తుఫాన్ జిల్లాపై అధిక ప్రభావం చూపితే తీవ్రంగా నష్టపోతామన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. చేతికి వస్తున్న దశలో ఉన్న ఖరీఫ్ పంటలు దెబ్బతినడంతోపాటు రబీ సాగు మరింత జాప్యమవుతుందని ఆందోళన చెందుతున్నారు.

# 7 గ్రామాలు.. 16,666 ఎకరాలు

**జరీబు భూమికి నివాస స్థలం 1,000 గజాలు, వాణిజ్య ప్లాటు 450 గజాలు**

**మెట్ట భూములకు నివాస స్థలం 1,000 గజాలు, వాణిజ్య ప్లాటు 250 గజాలు**

**అమరావతిలో రెండో విడత భూసమీకరణకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్**

**వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడిల్లో 7,562 ఎకరాలు**



అమరావతి, నవంబరు 29అమరావతి రాజధాని నిర్మాణానికి రెండో విడత భూసమీకరణకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి విడతలో 34వేల ఎకరాలు సేకరించిన సీఆర్‌డీఏ తాజాగా మరో 16,666.56 ఎకరాలు సేకరించేందుకు రంగం సిద్ధం చేసింది. దీంతో అమరావతి కోసం రైతుల నుంచి 50వేల ఎకరాలు సేకరించినట్లవుతుంది. మొదటి విడత భూసమీకరణలో 28,526 మంది రైతుల నుంచి 34,400 ఎకరాలు సేకరించారు. మొదటి దశలో సీఆర్‌డీఏకు ప్రభుత్వ భూమి సుమారు 16వేల ఎకరాలు అప్పగించారు. దీంతో మొత్తం ప్రభుత్వ భూమి, రైతుల దగ్గర నుంచి తీసుకున్న భూమితో కలిపి 74వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం చేపట్టనున్నారు. రెండో విడతకు సంబంధించి ఏడు గ్రామాల్లో రైతుల నుంచి భూమిని సమీకరించనున్నారు. దీనికి సంబంధించి సీఆర్‌డీఏ త్వరలో ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

రాజధాని ప్రాంతంలో రైల్వేస్టేషన్, రైల్వే లైన్, స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం మరోసారి భూసమీకరణకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయించినట్లు మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "రాజధాని విస్తరణ కోసం మలివిడత భూసమీకరణకు సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రెండో విడతలో 7 గ్రామాల్లో 16,666.56 ఎకరాలు సమీకరించాలని నిర్ణయించాం. రాజధానిలో వచ్చే 30 ఏళ్లకు సరిపడా ప్రజల జీవన స్థితి ఉండేలా కార్యాచరణ రూపొందించాం. ఈ ప్రాంతంలో భూమి రేట్లు పెరగాలన్నా, వృద్ధి రేటు పెరగాలన్నా.. కచ్చితంగా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలి. అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం లేకపోతే అభివృద్ధి చెందదు. అందుకే 500 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు కట్టాలని సీఎం నిర్ణయించారు. వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడిల్లో 7,562 ఎకరాలు, వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమిలో 9,104.57 ఎకరాలు సమీకరించాల్సి ఉంది. ఈ గ్రామాల్లో ప్రభుత్వ భూమి 3,828 ఎకరాలు ఉంది.

అయితే ప్రభుత్వ భూముల్లో ఎక్కువగా కొండలు, నీళ్లు ఉన్నాయి. భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు గతంలో అమలు చేసిన నిబంధనలే వర్తిస్తాయి. జరీబు భూమికి నివాస స్థలం 1,000 గజాలు, వాణిజ్య ప్లాటు 450 గజాలు, మెట్ట భూములకు నివాస స్థలం 1,000 గజాలు, వాణిజ్య ప్లాటు 250 గజాలు కేటాయిస్తాం. కౌలు కూడా గతంలో మాదిరిగానే ఇస్తాం. ఇప్పటికే ఈ ఏడు గ్రామాల్లో సభలు నిర్వహించి, భూ సమీకరణకు అనుకూలంగా చేసిన తీర్మానాలను కేబినెట్ ఆమోదించింది. గతంలో స్పోర్ట్స్ సిటీకి 70 ఎకరాలు మాత్రమే కేటాయించగా, ఒలింపిక్ వంటి అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు 2,500 ఎకరాలు అవసరమవుతుంది. గతంలో భూములిచ్చిన రైతులందరికీ ప్లాట్లు ఇచ్చాం. కొన్నిచోట్ల జరీబు, నాన్ జరీబు, గ్రామ కంఠాల వంటి సమస్యలు ప్రస్తావిస్తున్న రైతులతో చర్చిస్తున్నాం. ఎవరికైనా ఎక్కువ భూమి ఇచ్చి ఉంటే వెనక్కి తీసుకోవాలని సీఎం చెప్పారు. ఎవరికైనా ఇవ్వాల్సి ఉంటే నెల రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తాం. అసైన్డ్ రైతుల సమస్యను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తుంది. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ తుది దశకు చేరుకుంది' అని మంత్రి వివరించారు.

# తూర్పున శనగ.. పశ్చిమాన సజ్జ, మొక్కజొన్న

**ధరలు కల్పించి కొనుగోలు చేయాలంటున్న రైతులు**


**అన్నిచోట్ల వ్యవసాయ యంత్రాలకు డిమాండ్**

**ముగిసిన 'రైతన్నా మీకోసం'**

**2.78 లక్షల కుటుంబాలను కలిసిన సిబ్బంది**

**చివరిరోజు పలుచోట్ల ముఖ్యప్రజాప్రతినిధులు హాజరు**

**ఆర్ఎస్‌కే స్థాయిలో ప్రణాళికలు**



**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు, నవంబరు 29 జిల్లావ్యాప్తంగా వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన 'రైతన్నా మీకోసం' శనివారంతో ముగిసింది. రైతు సేవా కేంద్రం యూనిట్‌గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో మొత్తం 516 ఆర్ఎస్‌కేల పరిధిలో 2.78 లక్షల కుటుంబాలను ఆయా శాఖల సిబ్బంది కలిశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన, మేలైన యాజమాన్య పద్ధతులు, సాంకేతికత వినియోగం తదితర ఐదు అంశాలను వివరించడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈనెల 24 నుంచి 29వతేదీ వరకు వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఆర్ఎస్‌కే యూనిట్‌గా రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ అంశాలను వివరించడంతోపాటు వారి అవసరాలు, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించింది. తదనుగుణంగా జిల్లాలోని 516 రైతు సేవా కేంద్రాలలో ఈనెల 24న వ్యవసాయశాఖ అధికారులు కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) శ్రీనివాసరావు మద్దిపాడు మండలం రాచవారిపాలెంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా అన్ని ఆర్ఎస్‌కేల్లోనూ స్థానిక అధికారులు, సిబ్బంది సగటున రోజుకు 90 కుటుంబాలను కలిసేలా ప్రణాళికాబద్ధంగా నిర్వహించారు. పలువురు కీలక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలా చివరిరోజైన శనివారం పీసీపల్లి మండలం నేరేడుపల్లిలో జరిగిన కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొనగా రైతులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అలాగే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లిలో, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కొమరోలు మండలం రాజుపాలెంలో పాల్గొనగా దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ముండ్లమూరు మండలం శింగన్నపాలెంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా అధికారులు కూడా వివిధ ఆర్ఎస్‌కేలలో పాల్గొనగా డీఏవో శ్రీనివాసరావు ఎస్ఎన్‌పాడు మండలం మంగమూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.గిట్టుబాటు ధరలే ప్రధానం జిల్లాలోని మొత్తం 516 ఆర్ఎస్‌కేల పరిధిలోని 2.78లక్షల రైతు కుటుంబాలను ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బంది కలిసినట్లు డీఏవో శ్రీనివాసరావు తెలిపారు. ఇదిలా ఉండగా రైతుల వద్దకు సిబ్బంది వెళ్లిన సమయంలో ప్రభుత్వ పథకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను వివరించడంతోపాటు ప్రస్తుతం రైతులు ఏమి కోరుకుంటున్నారనే దానిపై కూడా తెలుసుకున్నారు. ఆ సందర్భంగా అనేక గ్రామాల్లో రైతులు తాము పండించిన శనగ, సజ్జ, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధరలు లభించని వైనాన్ని వారి దృష్టికి తెచ్చినట్లు సమాచారం. ప్రధానంగా తూర్పు ప్రాంతంలోని రైతులు శనగల పరిస్థితిని వివరిస్తూ ధరలు సరిలేక కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ చేస్తే మళ్లీ సాగు సీజన్ వచ్చినా వాటిని కొనేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. మొక్కజొన్న ధరలు కొనుగోలు అంశాలను అధికారుల దృష్టికి తెచ్చారు. అదేసమయంలో అన్నిప్రాంతాల్లో డ్రోన్లు, ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ యంత్ర పరికరాలను అందించాలని కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కార్యక్రమం ముగియగా తమ దృష్టికి వచ్చిన, గుర్తించిన అంశాలను విశ్లేషించి ఆర్ఎస్‌కే స్థాయిలో ప్రస్తుత రబీ, అలాగే వచ్చే ఏడాది ఖరీఫ్ రబీ సీజన్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నట్లు డీఏవో శ్రీనివాసరావు తెలిపారు. వచ్చేనెల 3న ఆర్ఎస్‌కేలలో రైతులతో సమావేశాలు ఏర్పాటుచేసి చర్చిస్తామన్నారు. అలాగే రైతులు తమ దృష్టికి తెచ్చిన పట ఉత్పత్తుల ధరలు, యంత్ర పరికరాలు ఇతర అంశాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

# ఎక్కడి పనులు అక్కడే అసంపూర్తిగా పాఠశాలల అదనపు భవనాలు



**గత ప్రభుత్వ హయాంలో 'నాడు-నేడు' కింద పనులు**

**కాంట్రాక్టర్లకు పూర్తిస్థాయిలో అందని బిల్లులు**

**పలుచోట్ల అర్ధంతరంగా ఆగిన పనులు**

**కూటమి అధికారంలో వచ్చి ఏడాదిన్నర దాటినా మోక్షం లేని వైనం**

**వసతి కొరతతో విద్యార్థుల ఇక్కట్లు**

**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా పాఠశాలల్లో నిర్మాణం చేపట్టిన అదనపు భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. పాఠశాలల్లో మౌలికవసతుల కల్పన పేరుతో నాడు-నేడు పథకాన్ని అమలు చేసిన వైసీపీ పాలకులు.. ఆయా పనులు చేపట్టిన పాఠశాలల కమిటీలకు, కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించలేదు. దీంతో అర్ధంతరంగా పనులు ఆపేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 'మన బడి-మన భవిష్యత్తు' పథకం కింద అసంపూర్తిగా వున్న భవన నిర్మాణాలను పూర్తిచేయాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అడుగు ముందుకు పడడంలేదు.

గత వైసీపీ ప్రభుత్వం 'మన బడి నాడు-నేడు' కార్యక్రమం కింద జిల్లాలో గత 2023-24 సంవత్సరంలో రూ.254 కోట్ల అంచనా వ్యయంతో వివిధ పాఠశాలల్లో 604 నిర్మాణ పనులను మంజూరు చేసింది. ఇందులో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, నీటివసతి కల్పన, విద్యుత్ సదుపాయం వంటి పనులు చేపట్టాలి. కొన్నిచోట్ల పాఠశాల విద్యా కమిటీలు నిర్మాణ పనులు చేపట్టగా, మరికొన్నిచోట్ల కాంట్రాక్టర్లు పనులు చేపట్టారు. అయితే మొదటి దశ పనులు పూర్తి చేసిన తరువాత బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయగా.. నిధులు విడుదలలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో ఆయా కాంట్రాక్టర్లు పనులు ఆపేశారు. గత ఏడాది మార్చి చివరినాటికి మొత్తం రూ.131 కోట్ల విలువైన నిర్మాణాలు జరగ్గా.. ఇందులో రూ.18 కోట్ల మేర బిల్లులు అందలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 'మన బడి-మన భవిష్యత్తు' పథకం కింద పాఠశాలల్లో అసంపూర్తిగా వున్న భవన నిర్మాణాలు, ఇతర పనులు పూర్తి చేయాలని భావించింది. పాత బిల్లులతోపాటు అసంపూర్తిగా వున్న భవనాల పనులు పూర్తిచేయాలంటే రూ.20 కోట్లు అవసరమని సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. కానీ ఇంతవరకు గ్రీన్ సిగ్నల్ రాలేదు. వాస్తవంగా పాఠశాలల తల్లిదండ్రుల కమిటీలు, ప్రధానోపాధ్యాయుల ఉమ్మడి బ్యాంకు ఖాతాల్లో కొంత నగదు ఉన్నప్పటికీ.. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోవడం, పాఠశాలల కమిటీలు మారిపోవడంతో ఆ నిధులు వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మిగిలిన పాఠశాలలకు సంబంధించి కొంతమేర నిధులు అందుబాటులో వున్నప్పటికీ.. పనులు పూర్తిచేయడానికి చాలవు.

అచ్యుతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 700 విద్యార్థులు వున్నారు. ప్లస్‌టులో మరో 200 మంది చదువుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో 'నాడు-నేడు' కార్యక్రమం కింద రూ.18 లక్షల అంచనా వ్యయంతో మూడు అదనపు గదుల నిర్మాణ పనులు చేపట్టారు. కానీ ఇంతవరకు పూర్తికాలేదు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 17 తరగతి గదులు వున్నప్పటికీ విద్యార్థుల సంఖ్య అధికంగా వుండడంతో వసతి చాలడంలేదు. అనకాపల్లి మండలం కొండకొప్పాక జడ్పీ ఉన్నత పాఠశాలలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అదనపు గదుల నిర్మాణ పనులు తుది దశలో నిలిచిపోవడంతో వసతి కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు పాఠశాలలే కాదు.. జిల్లాలో అన్ని మండలాల్లో సుమారు 240 భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా వున్నాయి. ఇటువంటి పరిస్థితి దేవరాపల్లి, కె.కోటపాడు, రోలుగుంట, రావికమతం, నాతవరం, గొలుగొండ మండలాల్లోని శివారు గ్రామాల్లో అధికంగా వుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అసంపూర్తి భవన నిర్మాణాలపై సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ విభాగం ఈఈ నరసింగరావును 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధి వివరణ కోరగా... అవసరమైన నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందజేశామని తెలిపారు. పరిపాలన పరమైన ఆమోదం లభించిన వెంటనే పనులు చేపట్టి పూర్తిచేస్తామన్నారు.

# నెలలోపే అమరావతి రైతుల పింఛన్లు, హెల్త్ కార్డులు



**నమస్తే హైదరాబాద్ :**రాజధాని అమరావతిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న సంగతి తెలిసిందే. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అనేక ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగానే అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు సిద్ధమైంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో అమరావతి రెండో విడత భూ సమీకరణకు ఆమోదం లభించింది. ఏడు గ్రామాల పరిధిలో 16666 ఎకరాలను సమీకరించాలనే ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిరింది. ఓ వైపు అమరావతిలో రెండో దశ భూ సమీకరణపై దృష్టి సారించిన ఏపీ ప్రభుత్వం.. మరోవైపు రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించడంపైనా దృష్టి పెట్టింది. అమరావతి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ నేతృత్వంలో ఈ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ త్రిసభ్య కమిటీ శనివారం సమావేశమైంది. అమరావతి సీఆర్‌డీఏ కార్యాలయంలో సీఆర్డీఏ అధికారులతో సమావేశమైంది. ఈ భేటీలో పలు అంశాలపై చర్చించారు. గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూములు, జరీబు- మెట్ట భూముల అంశంతో పాటుగా అమరావతి రైతులకు హెల్త్ కార్డులు, పింఛన్లపైనా చర్చించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడిన కేంద్ర మంత్రి, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్.. ఇప్పటికే 38 వేల మంది హెల్త్ కార్డులు ఇచ్చామని గుర్తుచేశారు. వారిలో పదివేల మంది ఆరోగ్య కార్డులను ఉపయోగించుకున్నారన్నారు. అమరావతి పరిధిలోని గ్రామాల్లో పర్యటించి హెల్త్ కార్డులు, పింఛన్ల సమస్యలను నెలలోపు పరిష్కరిస్తామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. 200 కేవీ, 400 కేవీ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని.. ఇందుకోసం టెండర్లు పిలిచినట్లు వివరించారు. 2026 అక్టోబర్ 8వ తేదీ నాటికి 400 కేవీ లైన్లు పూర్తిచేస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. మరోవైపు అమరావతి ప్లాట్ల కేటాయింపులో కొంతమంది సమస్యలు వచ్చాయని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. కోర్టులలో ఉన్న కేసులు పరిష్కారమయ్యే వరకూ ఓపికగా వ్యవహరించాలని సూచించారు. హెల్త్ కార్డులో మార్పులు చేర్పులకు అమరావతి రైతులకు అవకాశం కల్పిస్తామని.. నెల రోజుల్లో ఈ సమస్యలను పరిష్కరిస్తామని నారాయణ హామీ ఇచ్చారు.. మరోవైపు గ్రామ కంఠాలు, జరీబ్ భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో సర్వే చేయనున్నట్లు నారాయణ వివరించారు. రూల్స్ అతిక్రమించి గ్రామ కంఠాలు పొందిన వారి నుంచి ఆ భూములను వెనక్కి తీసుకుంటామని మంత్రి నారాయణ హెచ్చరించారు. దీనికి సంబంధించిన కార్యాచరణను కలెక్టర్. ఇతర అధికారులు రూపొందించారన్నారు.

# సినిమా



## స్పెషల్ సాంగ్‌కు కళ్లు చెదిరే పారితోషకం

టాలీవుడ్‌లో ఒక సినిమా హిట్ కావాలంటే, ప్రత్యేక గీతాలు (ఐటెం సాంగ్స్) కీలకం. మూడు నిమిషాల పాట కోసం హీరోయిన్ డాన్స్ చేస్తే అది మాత్రమే సినిమాను బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోయేలా చేస్తుంది. కానీ, ఆ పాటలకు హీరోయిన్లు ఎంత రెమ్యునరేషన్ తీసుకుంటున్నారో తెలుసా? అది చాలా మంది చిన్న హీరోల ఫుల్ రెమ్యునరేషన్ కంటే ఎక్కువ! ఇటీవల ఒక ఫోటో గ్యాలరీలో బయటపడిన వార్తల ప్రకారం, టాలీవుడ్‌లో టాప్ 5 ఐటెం సాంగ్ హీరోయిన్లు కోట్ల రూపాయల పారితోషకం అందుకుంటున్నారు. వాళ్లు ఎవరు, ఎంత తీసుకుంటున్నారో%ొ% ఇప్పుడే చూద్దాం!టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ అంటే గ్లామర్, ఎనర్జీ, డాన్స్ మ్యాజిక్. హీరోయిన్ ఒక్కసారి పాటలో ఆడితే, ఆ సినిమా మొత్తం హైలైట్ అవుతుంది. ఈ ట్రెండ్‌తోపాటు మొదలైనప్పటి నుంచి రెమ్యునరేషన్ కూడా భారీగా డిమాండ్ చేస్తున్నారు. పాపులారిటీ, డాన్స్ స్కిల్స్, పాత హిట్ పాటలు ఇవన్నీ ఫీజ్‌ను డిసైడ్ చేస్తాయి. ఇప్పుడు, టాప్ 5 లిస్ట్‌లోకి వెళ్దాం

**1. సమంత - రూ. 5 కోట్లు!**

పాన్-ఇండియా స్టార్ సమంత, 'పుష్ప'లో 'ఊ అంటావా మామా' పాటతో ఐటెమ్ సాంగ్ క్వీన్‌గా మారింది. ఆ పాట యూట్యూబ్‌లో 1 బిలియన్ వ్యూస్ క్రాస్ చేసింది. ఆమె ఫీజ్ హీరోల రెమ్యునరేషన్‌ను కూడా మించిపోతుంది. బిజీ షెడ్యూల్‌లో కూడా, ఐటెమ్ సాంగ్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. ఆమె డాన్స్ మూవ్స్, స్క్రీన్ ప్రెజెన్స్%ొ% పర్ఫెక్ట్ మిక్స్!

**2. తమన్నా భాటియా -రూ. 2 కోట్లు!**

బాలీవుడ్ సినిమాల్లోనూ సందడి చేస్తున్న తమన్నా.. 'జైలర్'లో రజినీకాంత్‌తో ఐటెమ్ సాంగ్ చేసి మరోసారి హిట్ అందుకుంది. గ్లామర్‌తోపాటు డాన్స్ మూవ్స్ ఆమె ప్రత్యేకత. ఆమె ఫిట్‌నెస్, గ్రేస్‌ఫుల్ డాన్స్ వల్ల డైరెక్టర్లు ముందే డేట్స్ బుక్ చేసుకుంటారు. 2 కోట్ల ఫీజ్‌తో ఆమె టాలీవుడ్‌లో టాప్ చాయిస్‌గా ఉంది.

**3. కాజల్ అగర్వాల్ - రూ. 1.5 నుంచి 2 కోట్లు!**

క్లాసిక్ బ్యూటీ, చందమామ కాజల్.. 'జనతా గ్యారేజ్'లో ఎన్టీఆర్‌తో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఆమె స్మైల్, ఎక్స్‌ప్రెషన్స్ స్పెషల్ పాటలకు ప్లస్. ఫీజ్ రేంజ్ 1.5-2 కోట్ల వరకు ఉంది. అయితే ప్రాజెక్ట్ స్కేల్ మీద డిపెండ్ అయ్యి కూడా రెమ్యునరేషన్ వసూలు చేస్తుందట కాజల్. కాజల్ ఐటెమ్ సాంగ్స్‌లో కమ్‌బ్యాక్ చేస్తారా అని ఆమె అభిమానులు కూడా ఎదురుచూస్తున్నారు.

**4. పూజా హెగ్డే - రూ. 1.5 కోట్లు!**

సెన్సేషన్ పూజా హెగ్డే.. 'కూలీ'లో రజినీకాంత్ సినిమాలో ప్రత్యేక గీతం చేసి తాజాగా హైలైట్‌గా నిలిచింది. ఆమె ఎనర్జీ, మోడరన్ లుక్ వల్ల డైరెక్టర్లు ఆమెను ప్రిఫర్ చేస్తున్నారు. 1.5 కోట్ల రెమ్యునరేషన్‌కు ఓకే చేస్తుండడం ఆమెకు ఆఫర్లను తెచ్చిపెడుతోందట. పూజాకు ఐటెమ్ సాంగ్స్‌లో కూడా హిట్ ట్రాక్ రికార్డ్ ఉంది.

**5. శ్రుతి హాసన్ - రూ. 90 లక్షలు!**

మల్టీ-టాలెంటెడ్ శ్రుతి, 'హై నాన్న'లో నానితో 'ఓద్యమ్మ' పాట చేసి ప్రశంసలు అందుకుంది. ఆమె వాయిస్, డాన్స్ కాంబినేషన్ యూనిక్. 90 లక్షల ఫీజ్‌తో కూడా, ఆమె క్లాస్, వైబ్ వల్ల డిమాండ్ ఎక్కువ. శ్రుతి ఐటెమ్ సాంగ్స్‌లో ఎక్స్‌పెరిమెంటల్ టచ్ ఇస్తుంది.

ఈ లిస్ట్ చూస్తే ఐటెమ్ సాంగ్స్ టాలీవుడ్‌లో హీరోయిన్లకు గోల్డ్ మైన్ అనిపించక మానదు. సమంత లాంటి స్టార్స్ 5 కోట్లు తీసుకుంటుంటే, మిగిలినవారు కూడా కోట్ల రూపాయల రేంజ్‌లోనే ఉన్నారు. ఇది వాళ్ల పాపులారిటీ, హిట్ ట్రాక్ రికార్డ్‌కు సాక్ష్యం. అయితే, ఈ పాటలు సినిమా సక్సెస్‌కు ఎంత ఇంపాక్ట్ చేస్తాయో అందరికీ తెలిసిందే. ఈ హీరోయిన్లలో ఎవరి ఐటెమ్ సాంగ్ మీకు ఫేవరెట్?





## సర్వ రోగ నివారిణి.. ఈ పొడిని మీ ఆహారంలో చేర్చుకుంటే..

పసుపు, నల్ల జీలకర్ర, మునగ వంటి మూలికలను మిశ్రమంతో తయారు చేసే పొడి మన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పసుపులో శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాల ఉంటాయి.ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు పేగు ఆరోగ్యానికి సహాయపడుతాయి. ఇక నల్ల జీలకర్రలో థైమోక్వినోన్ ఉంటుంది, ఇది యాంటీమైక్రోబయల్, శోథ నిరోధక ప్రయోజనాలను అందిస్తుంది, మునగ ఇనుము, కాల్షియం వంటి అవసరమైన విటమిన్లతో సమృద్ధిగా ఉండే పోషక శక్తి కేంద్రం. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, హృదయ సంబంధ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంలో సహాయపడుతుంది, ఇది సహజ శక్తి, దీర్ఘాయువు కోరుకునే వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి వీటిని మన రోజువారి ఆహారంలో చేర్చుకుంటే ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చో ఇక్కడ తెలుసుకుందాం.పసుపు వల్ల కలిగే ప్రయోజనాలు: పసుపును బంగారు సుగంధ ద్రవ్యం ' అని పిలుస్తారు. దీనిని ఆయుర్వేదం వంటి సాంప్రదాయ వైద్య పద్ధతుల్లో వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు వైద్య నిపుణుల ప్రకారం.. పసుపుతో ఉండే ప్రధాన క్రియాశీల పదార్థం, కర్కుమిన్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. కాబట్టి మీకు ఆర్థరైటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ లేదా నిరాశగా అనిపిస్తే గోరువెచ్చని పాలు లేదా హెర్బల్ టీలో చిటికెడు పసుపును కలుపుకొని తాగండి. ఇలా చేయడం వల్ల మీ రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు మీ చర్మం సహజ మెరుపును పొందుతుంది.



నల్ల జీలకర్ర వల్ల కలిగే ప్రయోజనాలు: దీవెన విత్తనం అని తరచుగా పిలువబడే నల్ల జీలకర్ర సాంప్రదాయ వైద్యంలో ఒక విలువైన మూలికగా పరిగణించబడుతుంది. ఈ చిన్న విత్తనంలో ఉండే థైమోక్వినోన్ కారణంగా ఇది శక్తివంతమైనదిగా నిలిచింది. థైమోక్వినోన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలను కలిగి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని మన ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఇది మన శరీర సహజ సమతుల్యతను కాపాడుతూనే.. జీర్ణక్రియ నుండి శ్వాస వరకు వివిధ శరీర వ్యవస్థలకు





మద్దతు ఇస్తుంది .మునగ వల్ల కలిగే ప్రయోజనాలు: మిరాకిల్ ట్రీ' అని తరచుగా ప్రశంసించబడే మునగ అనేక పోషకాలతో నిండి ఉంటుంది, దానిలోని ప్రతి భాగంలో విటమిన్లు %ూ, జ, జు%, కాల్షియం, పొటాషియం, అమైనో ఆమ్లాల శ్రేణి వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇది మీ ఆరోగ్యానికి సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కణాల వృద్ధాప్యం, దీర్ఘకాలిక మంటకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. కొన్ని పరిశోదనల ప్రకారం.. మోరింగ కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి, అలసటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఐరన్ ఎక్కువగా ఉన్నందున ముఖ్యంగా మహిళలకు వారి ఋతుస్రావం సమయంలో లేదా ప్రసవ తర్వాత ప్రయోజనకరంగా ఉంటుంది .

మన దైనందిన జీవితంలో ఈ మూలికల ఉపయోగాలు ఏమిటి?

పసుపు: ప్రతి రోజూ మార్నింగ్ మీరు తీసుకునే స్మూతీలలో లేదా సూప్‌లలో అదనపు రుచి కోసం ఒక టీస్పూన్ పసుపు కలపండి. దీంతో నల్ల మిరియాలను చేర్చడం అస్సలు మర్చిపోకండి, ఎందుకంటే ఇది మీ శరీరం కర్కుమిన్‌ను బాగా గ్రహించడంలో సహాయపడుతుంది .

నల్ల జీలకర్ర: నల్ల జిలకర్రను గోరువెచ్చని నీటిలో నానబెట్టి ప్రతిరోజూ ఉదయం తాగితే ప్రశాంతంగా ఉంటుంది. ఇది మీకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. లేదా సలాడ్లపై చల్లుకుంటే పేగు ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవి వివిధ వంటకాలకు రుచిని పెంచడంతో పాటు మీ రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి.

మునగ: మీ ఉదయపు ఉత్సాహాన్ని పెంచడానికి మీరు తాగే డ్రింక్స్‌లో మునగ పొడిని జోడించండి లేదా మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ పొడిని కలుపుకొని తినడం వల్ల మీరు తక్షణ శక్తిని పొందచ్చు. వీటిని మీరు క్రమం తప్పకుండా మీ రోజువారి జీవితంలో చేర్చుకోవడం ద్వారా దీర్ఘకాలంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే మీరు ఎలాంటి వ్యాధుల బారీన పడకుండా మీ శరీరాన్ని కాపాడుకోవచ్చు.

(గమనిక: పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రవే అందించబడినవి.. వీటిని టీవీ9 దృవీకరించట్లేదు.. వీటిపై మీకేవైనా సందేహాలు ఉన్నా.. లేదా ఉపయోగించాలనుకున్నా.. వైద్యులను సంప్రదించండి)

## పాత గెలుపు గుర్రాలే కావాలంటున్న నీతా అంబానీ



రెండుసార్లు మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, %భొూ% 2026 సీజన్ కోసం ఒక స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసింది. వేలానికి ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ముంబై ఇండియన్స్, వేలంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ అమెలియా కెర్ కోసం ఏకంగా రూ.3 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. పాత ఆటగాళ్లైన షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్ మళ్లీ జట్టులోకి రావడంతో ముంబై జట్టు మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ యజమాని నీతా అంబానీ, తాము గతేడాది జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గత గురువారం (నవంబర్ 27) జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ వేలం గురించి మాట్లాడిన ముంబై ఇండియన్స్ సహ-యజమాని నీతా అంబానీ, వేలం రోజు చాలా ఉత్సాహంగా, కొన్నిసార్లు టెన్షన్‌గా కూడా గడిచిందని అన్నారు. 2025లో ఛాంపియన్‌గా నిలిచిన జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయడమే తమ ప్రధాన వ్యూహమని ఆమె వెల్లడించారు. కీలకమైన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వేలంలో అమెలియా కెర్ తిరిగి జట్టులోకి రావడం అలాగే షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్, సజన సజీవన్, సంస్కృతి గుప్తా వంటి నలుగురు భారతీయ ప్లేయర్లు మళ్లీ రావడం ముంబై ఇండియన్స్‌కు పెద్ద బలం అని ఆమె అన్నారు. అంతేకాకుండా రాహిలా ఫిర్దౌస్, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ వంటి యువ ప్రతిభావంతులతో పాటు, పూనమ్ ఖేమ్నార్, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, నికోలా కేరీలను కూడా ముంబై ఇండియన్స్ ఫ్యామిలీలోకి స్వాగతించారు. ముంబై ఇండియన్స్ జట్టు ఇప్పటికే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు, నాట్ సైవర్-బ్రంట్, హేలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి కమలిని వంటి ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. వేలంలో ఇటీవల టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన అమెలియా కెర్, ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ తిరిగి రావడం కోర్ టీమ్‌ను మరింత పటిష్టం చేసింది. ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా న్యూఢిల్లీలో జరిగిన వేలానికి హాజరై, వేలం టేబుల్‌పై వ్యూహాలను రచించడంలో కీలక పాత్ర పోషించారు.వేలంలో తన అనుభవం గురించి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "నేను మొదట్లో కొంచెం కంగారు పడ్డాను, కానీ మేము ప్రణాళిక చేసిన విధానం, అందరి భాగస్వామ్యం నాకు చాలా బాగా నచ్చింది. నీతా అంబానీ ఎప్పుడూ జట్టుకు సపోర్టుగా ఉండి మాకు అండగా నిలుస్తారు. మా పాత సహచరులలో ఎక్కువ మందిని మేము తిరిగి పొందాము. ఇది ఆ ఆటగాళ్లపై జట్టుకు ఉన్న నమ్మకాన్ని చూపుతుంది" అని అన్నారు. ముంబై ఇండియన్స్ విజయాలలో సైకా, సజన, సంస్కృతి వంటి ఇండియన్ ప్లేయర్లు కీలక పాత్ర పోషించారు. వారు టోర్నమెంట్‌లో ఎదుగుతున్న స్టార్ ప్లేయర్‌లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ జట్టు.. అనేక ప్రపంచ కప్‌ల విజేత అయిన నికోలా కేరీ, యువ ఫాస్ట్ బౌలర్ మిల్లీ ఇల్లింగ్‌వర్త్ అనే ఆస్ట్రేలియన్ జోడీని కూడా తమ జట్టులో చేర్చుకుంది. అలాగే యంగ్ ఇండియన్ టాలెంటుకు సపోర్ట్ ఇచ్చే తమ విధానానికి అనుగుణంగా, భారతీయ ఆల్‌రౌండర్‌లు నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ్‌లను కూడా కొనుగోలు చేసింది. వీరిద్దరూ తొలిసారి డబ్ల్యూపీఎల్ లో ఆడనున్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..